## క్లుప్తంగా

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని మంగ్లూర్ గ్రామంలో ఊరడమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు. ఊరిని కాపాడే ఊరడమ్మకు నిలువ నీడ లేకపోవడంతో గ్రామస్తులు ఆలయ నిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి రమేశ్, దత్తు, లక్ష్మారెడ్డి, సాయిలు తదితరులున్నారు.

### విద్యార్థులకు ఫిజియోథెరపి క్యాంప్



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం వికలాంగ విద్యార్థుల కోసం ఎంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో ఫిజియోథెరపిస్ట్ వి సారిక 8 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్, సీఆర్పీ పాషా తదితరులు పాల్గొన్నారు.

### రైతుల కుటుంబ సర్వే



భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఏడీఏ అపర్ణ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు రైతుల కుటుంబ సర్వేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీ పథకం వర్తించని రైతులకు సంబంధించిన రేషన్‌కార్డులను వారి కుటుంబ వివరాలను పరిశీలించి రికార్డు చేశారు. ఆమే వెంట ఏవో రాధరెడ్డి ఏఈవో మౌనిక ఉన్నారు.

**సదాశివనగర్‌లో..**

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణ మాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నట్లు మండల ఏవో ప్రజాపతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రైతుల ఇంటింట సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కవిత, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితా రూపొందించాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల జీపీ కార్యదర్శులతో ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్ట్, మెర్జింగ్ స్టేట్మెంట్ పనులు వేగవంతం చేయాలన్నారు. కార్యదర్శులు మానస, రాజేష్, ముఖీద్ ఉన్నారు.

### పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



రామారెడ్డి : డెంగీ విస్తరిస్తున్న క్రమంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని రామారెడ్డి మండల ప్రత్యేధికారి డాక్టర్ రాజేశ్వర్ పేర్కొన్నారు. రామారెడ్డి, ఇసన్నపల్లి గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. రామారెడ్డి మరో ముగ్గురికి డెంగీ వచ్చినట్లుగా డాక్టర్ సురేష్ వెల్లడించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతి రెడ్డి, డాక్టర్ సురేష్ ,కార్యదర్శి క్రాంతి ఉన్నారు.

### వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీహెచ్‌పీ ఏర్పాటై 60ఏళ్లు పూర్తయిందన్నారు. వీహెచ్‌పీ వ్యక్త, జిల్లా అధ్యక్షుడు ఆధారపు నిత్యానందం, జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగు రాజు, తాడ్వాయి మండల అధ్యక్షుడు గంగారెడ్డి, మంచాల రాజు పాల్గొన్నారు.

# క్లినిక్‌లలో ప్రథమ చికిత్సలే చేయాలి

- పీఎంపీలు, ఆర్‌ఎంపీలకు సూచిస్తున్న వైద్యాధికారులు
- ఫస్ట్‌ఎయిడ్ సెంటర్ల తనిఖీలు

మాచారెడ్డి : మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లోని అయా గ్రామాల్లో పీఎంపీ, ఆర్‌ఎంపీలు నడుపుతున్న ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లను శుక్రవారం వైద్యాధికారులు తనిఖీ చేశారు. యాంటీబయాటిక్స్, ఇంజెక్షన్లు, సెలైన్లు పెట్టొద్దని మాచారెడ్డి వైద్యాధికారి ఆదర్శ్ హెచ్చరించారు. ఆయన వెంట సీహెచ్‌వో వెంకటేష్ ఉన్నారు.

**దోమకొండ** : మెడికల్ షాపుల్లో వైద్యులు సూచించిన మందులనే రోగులకు అందించాలని బీబీపేట మెడికల్ ఆఫీసర్ భానుప్రియ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మెడికల్ షాపుల్లో ఆమె నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.



గజ్యానాయక్ తండా చౌరస్తాలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో పీఎంపీని ప్రశ్నిస్తున్న అధికారులు

**మద్నూర్(జుక్కల్)** : మండలంలోని ప్రవేట్ ఆస్పత్రులు కొనసాగిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు రోగులకు హై యాంటీబయాటిక్స్ ఇవ్వొద్దని వైద్య అధికారులు శ్రీలేఖ సూచించారు. శుక్రవారం డోంగ్లీ పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీలేఖ, ఎంపీడీవో రాణి, డాక్టర్ నాగార్జున పరిశీలించారు. జీపీ సందీప్, ఎంఎల్‌హెచ్‌పీ బస్వరాజు తదితరులున్నారు.

**భిక్కనూరు** : పీఎంపీ ఆర్‌ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్సలు మాత్రమే నిర్వహించాలని భిక్కనూరు ప్రభుత్వ వైద్యురాలు యెమిమా అన్నారు. శుక్రవారం ఆమే భిక్కనూరు,రామేశ్వర్‌పల్లి గ్రామాలోని పీఎంపీ, ఆర్‌ఎంపీలు నిర్వహిస్తున్న ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను, మెడికల్ షాపును తనిఖీ చేశారు. పీఎంపీ, ఆర్‌ఎంపీలు, సెలైన్ ఎక్కించడం, ఇతరత్రా పరీక్షలు నిర్వహించవద్దన్నారు. మెడికల్ షాపుల్లో తప్పనిసరిగా డీఫార్మసీ సర్టిఫికెట్ కలిగిన వారు మాత్రమే ఉండి మందులను విక్రయించాలన్నారు. హెల్త్‌సూపర్‌వైజర్ వెంకటరమణ ఉన్నారు.

# కొనసాగుతున్న వైద్య శిబిరాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లిలో విష జ్వరాలు వ్యాప్తి చెందడంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కొనసాగుతోంది. విష జ్వరాలతో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ రెడ్డి, వైద్యాధికారి మారుతిబాబు పాల్గొన్నారు.

**లింగంపేట(ఎల్లారెడ్డి)** : మండలంలోని మెంగారం జీపీలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు తెలిపారు. సీహెచ్‌వో రమేశ్, సూపర్‌వైజర్ ఫరీధా, యాదగిరి, చంద్రకళ పాల్గొన్నారు.

**నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి)** : మండలంలోని గోపాల్‌పేట జీపీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత ఆయుష్ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ప్రభాకరచారి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.



శిబిరంలో చికిత్స చేస్తున్న వైద్యుడు

**దోమకొండ** : మండలంలోని సంఘమేశ్వర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ చావిడి వద్ద దీనిని నిర్వహించగా, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, హెల్త్ ఆఫీసర్ భానుప్రియ పాల్గొన్నారు.

# మత్తడి కాల్వ పూడిక తొలగింపు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మత్తడి కాల్వలో పూడిక తీత పనులను శుక్రవారం రైతులు ప్రారంభించారు. లింగంపేట పెద్దవాగుపై మత్తడి నిర్మించి దశాబ్దాలుగా కాల్వ ద్వారా లింగంపేట ఊరచెరువు, రెండు కుంటలకు వరద నీరు వచ్చి వర్షాకాలంలో నిండుతాయి. దీంతో ఖరీఫ్, యాసంగి పంటలు చెరువుల కింద సాగు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా మత్తడి కాల్వలో పూడిక పనులు చేపట్టకపోవడంతో గడ్డి, పిచ్చి మొక్కలు పేరుకుపోయి నీటి ప్రవాహం తగ్గిపోయింది. దీంతో చెరువులకు, పంట పొలాలకు సాగు నీరు సక్రమంగా రావడంలేదు. అధికార్లు పట్టించుకోకపోవడంతో రైతులే స్వచ్ఛందగా కిలో మీటరు పొడవునా గడి, పిచ్చి మొక్కలను తొలగించారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి కాల్వలో పూర్తి స్థాయి పనులు చేపట్టి సాగునీరు వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న రైతులు

### ఆకట్టుకున్న వర్క్‌షాప్



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద ఉన్న మహిళ గురుకుల కళాశాలలో అడ్మిన్‌స్టేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డాక్టర్ కాకర్ల సుబ్బారావు సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, మానసికోల్లాసం అనే అంశంపై వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, ఆర్ ఉదయిని, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మండలంలోని బోనాల్, బాయంపల్లి, బాణాపూర్, కోర్పోల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో వసతులపై జీపీ సిబ్బందితో ఆరా తీశారు. అనంతరం గ్రామాల్లో ఓటరు నమోదు సర్వే చేపట్టినట్లు తెలిపారు. 18ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఫీడర్ చానల్ నిర్మాణం కోసం నిధులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఫీడర్ చానల్ కల్వెట్ నిర్మాణం, ఫాడర్ చానల్ నిర్మాణం కోసం రూ. 50 లక్షలు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని డైలీ మార్కెట్ ముందు కల్వెట్ నిర్మించకపోవడంతో మురికినీరు నిలిచి ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించారు. పలుమార్లు 'సాక్షి'లో ఈ సమస్యపై కథనాలు రావడంతో అన్నివర్గాల వారు స్పందించారు. ఎమ్మెల్యే ఎస్‌జీఎఫ్ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. దీంతో లింగంపేట కాంగ్రెస్ నాయకులు ఫతియొద్దీన్, రఫియొద్దీన్, ఏలేటి రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి, సంగమేశ్వర్‌తో పలువురు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

### డీఏలను విడుదల చేయాలి



కామారెడ్డి టౌన్/కామారెడ్డి అర్బన్ : పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల డీఏలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ పెన్షనర్స్ ఫెడరేషన్(టీపీపీఎఫ్) జిల్లా కన్వీనర్ పి సంగమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు నాలుగు డీఏలు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, ధరల సూచిక ఆధారంగా ఇవ్వాల్సిన డీఏలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జిల్లా కేంద్రంలో పెన్షనర్ల కోసం వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కో కన్వీనర్ పి. అంజయ్య పాల్గొన్నారు.

**విద్యార్థులకు కంటి పరీక్షలు**

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ఉర్దూ మిడియం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది యాదవ్, శ్యామల, నవీన్, పాఠశాల హెచ్ఎం మల్లేశం ఉన్నారు.

### ఫిర్యాదులను పరిష్కరించండి



భిక్కనూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెలో ప్రజలు వారి సమస్యలను తెలుపుతూ ఫిర్యాదు చేసిన పత్రాలను భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డిలకు బీజేపీ మండల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శులు, గణేశ్‌రెడ్డి, తిర్మలేష్ తదితరులున్నారు.

**కామారెడ్డి టౌన్** : నియోజకవర్గంలో ప్రజల సమస్యల కోసం ఎమ్మెల్యే కే వెంకటరమణారెడ్డి ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలో వచ్చిన ప్రజల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారం చేయాలని బీజేపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్, ఎంపీడీవోలను కోరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్ ఉన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి



మాచారెడ్డి : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాచారెడ్డి తహసీల్దార్, ఎంపీ డీవోలకు బీజేపీ నాయకులు శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. పరిష్కరిస్తామని అధికారులు హామీలిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, బీజేవైఎం అధ్యక్షుడు కల్యాణ్ నాయకులు రవి తదితరులున్నారు.

### బోరు ప్రారంభం



కామారెడ్డి టౌన్ : పట్టణంలోని 16వ వార్డులో నూతన బోరు మోటారును మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ శుక్రవారం ప్రారంభించారు. వార్డులో నీటి సమస్య తీర్చేందుకు మున్సిపల్ నిధులతో బోరు తవ్వించి మోటారు బిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోని కౌన్సిలర్లు చాట్ల వంశీకృష్ణ, లతా, మమతా, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పంపరి శ్రీనివాస్, సాయిబాబా, కాలనీవాసులు పాల్గొన్నారు.

### సానిటేషన్ పనులు పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలం బంగారు పల్లె గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సానిటేషన్ పనులను శుక్రవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, ఆశవర్కర్ ఉన్నారు.

### పిల్లల్లో మార్పులను గుర్తించాలి



నిజాంసాగర్(జుక్కల్) : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువులు, ఎదుగుదలను సక్రమంగా గుర్తించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు లక్ష్మి, రాజేశ్వరి అన్నారు. శుక్రవారం నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండల కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ సమావేశాల్లో వారు మాట్లాడారు.సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తల్లులకు అందేలా చూడాలన్నారు. ఆయా సెక్టార్ల అంగన్‌వాడీ అధ్యక్షురాళ్లు రోజా, వజ్ర తదితరులున్నారు.

### ప్రత్యేకాధికారిగా లక్ష్మీప్రసన్న



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారిగా లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటివరకు ప్రత్యేకాధికారిగా ఉన్న మాల్తుమ్మెద విత్తనోత్పత్తిక్షేత్ర ఏడీఏ వీరాస్వామి ఇటీవల బదిలీపై నిజామాబాద్ వెళ్లారు.

### రైతులతో ఫొటోలు దిగడం న్యాయమేనా..?



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రుణమాఫీ రాని రైతుల కుటుంబ సభ్యులతో వ్యవసాయ అధికారులు ఫొటోలు దిగడం రైతుల మనోభావాలను దెబ్బతీస్తోందని డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతులతో అధికారులు ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా హాజరైన కపిల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా సమయం వృథా చేయకుండా రుణమాఫీ చేయాలన్నారు. మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ఒడ్డేపల్లిలో దోమల మందు పిచికారి



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని ఒడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం దోమల నివారణ మందును పిచికారి చేశారు. గ్రామంలో డెంగీ కేసులు నమోదు కావడంతో ఇంటింటా తిరుగుతూ మురికి కాలువలు, నీటినిల్వ ట్యాంకులు, ముళ్ల పొదలపై మందులు స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సాయిలు, శివయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు భరోసా జమ చేయాలి

కామారెడ్డి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా డబ్బులు ఎకరానికి రూ. 15 వేలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రశేకర్, కొత్త నర్సింలు ఉన్నారు.



### నేడు మహా పాదయాత్ర



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుంచి శనివారం రామలింగేశ్వర ఆలయం వరకు మహాపాదయాత్ర చేపడుతున్నట్లు అంజనాద్రి ఆలయకర్త పట్లోళ్ల కిశోర్‌కుమార్ తెలిపారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో అంజనాద్రి నుంచి నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా, జక్కాపూర్, మల్లూర్, అన్నారం, కిష్టాపూర్ గ్రామాల మీదుగా రామలింగేశ్వర ఆలయం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. మహాపాదయాత్రకు తరలివచ్చే భక్తులకు టిఫిన్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## ఆధ్యాత్మికం

**ఘనంగా బీరప్ప–కామరాతి కల్యాణం**



బీబీపేట: మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ బీరప్ప–కామరాతి కల్యాణం ఘనంగా జరిగింది. ఉదయం విగ్రహాలను బైండ్లోళ్ల ఆటపాటలతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం విగ్రహా ప్రతిష్ఠాపన చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**త్రిశక్తి క్షేత్రంలో ప్రత్యేక పూజలు**



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని సిరిసిల్లారోడ్‌లో త్రిశక్తి క్షేత్రం ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రావణ శుక్రవారం నేపథ్యంలో కుంకుమార్చనలు, అభిషేకాలు, వివిధ రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**ఘనంగా అగ్రహారం పోశమ్మకు బోనాలు**



దోమకొండ : మండల కేంద్రంలోని అగ్రహారం పోశమ్మ ఆలయానికి శుక్రవారం బోనాలు తీశారు. శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి మహిళలు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలు తీశారు. అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న రాములు, ప్రతినిధులు అవదూత సహదేవ్, కర్రోల్ల శ్యాంసుందర్‌గౌడ్, అబ్రబోయిన రాజు, తదితరులు, సీడీసీ మాజీ చైర్మన్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి తదితరులున్నారు.

**వైభవంగా ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన**



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో శుక్రవారం ఊరడమ్మ తల్లి విగ్ర హ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శేఖర్, ప్రమోద్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, యజ్ఞ, హోమ కార్యక్రమాలు జరిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేశ్‌యాదవ్, మాలీస్ వెంకటేశం, కిష్టారెడ్డి, పోలీస్ రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

**ఇంటింటా యజ్ఞం**



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలో ఆర్య సమాజం ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా ఇంటింటా యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీజేపీ కామారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్ రాజ్ ఇంట్లో ఆర్య సమాజం కమిటీ సభ్యులు, ఈశ్వర ప్రియమైన యజ్ఞం నిర్వహించారు. ఎవరైనా ఇంట్లో యజ్ఞం చేసుకోవచ్చన్నారు.

## సంక్షిప్తం

**ఎస్సైకి సన్మానం**



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలానికి ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై అరుణ్‌కుమార్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ సన్మాణించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, రవి, ప్రసాద్, కిరణ్ తదితరులున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ**

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని అవుసుల, దూప్‌సింగ్, గిర్నితండాల్లోని అంగన్ వాడి కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో గంగాధర్ తనిఖీ చేశారు. ఆయా అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారుల హాజరు, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

**బదిలీపై వెళ్లిన అటెండర్‌కు సన్మానం**

దోమకొండ : దోమకొండ నుంచి కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన అటెండర్ షరీఫ్‌ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సన్మానించారు. దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో పన్నెండేళ్లుగా విధులు నిర్వహించిన షరీఫ్ బదిలీపై కామారెడ్డికి వెళ్లారు.

**ఆస్పత్రి ప్రారంభం**



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ ఆస్పత్రిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో చంద్రశేకర్, ఐఎంఏ అధ్యక్షుడు రమణ, వార్డు కౌన్సిలర్ పిప్పిరి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

**డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన**

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): డ్రెయినేజీ నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డులో జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ తదితరులున్నారు.

**విద్యార్థికి న్యాయం జరగాలి**

తాడ్వాయి/కామారెడ్డి టౌన్: మండలం నందివాడ ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో భాగంగా గాయపడ్డ విద్యార్థికి న్యాయం చేయాలని భారతీయ విద్యార్థి మోర్చరాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలను సందర్శించారు. ఈ విషయాన్ని పట్టించుకోని డీఈవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.